# <u>పత్రికా ప్రకటన</u>

**తేది: 20.08.2017**

## <u>అద్భుతమైన జ్ఞాపక శక్తితో ప్రతిభ ప్రదర్శించిన చిన్నారి హాసినికి సత్కారం</u>

సాధరణ జ్ఞానం, గణితం తదితర విషయాల్లో ఇంటర్నెట్‌పై ఆధారపడి చెబుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇందుకు బిన్నంగా 7 సం॥లో చిన్న ప్రాయంలోనే విజ్ఞానం మరియు గణితానికి సంబంధించిన వివిధ అంశాలను అవలీలగా చెప్పి అబ్బురపరిచే జ్ఞాపక శక్తితో ప్రతిభ ప్రదర్శించి, మనిషి మెదడు అత్యంత శక్తివంతమైన ఆయుధంగా చాటిచెప్పిన చిన్నారి హాసినిని ది.20.8.17న గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, సౌత్‌జోన్ ఏసిపి శ్రీ శ్రీనివాసరావు మరియు పోలీస్ అధికారులు అభినందించి, సత్కరించడం జరిగింది.

పోలీస్ కమీషనర్ కార్యాలయం పరిపాలనా విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ మున్నంగి ఉమాశంకర్ కుమార్తె హాసిని (7) స్థానికంగా 2వ తరగతి చదువుతుంది. చిన్న వయస్సులోనే 194 దేశాల పేర్లు వాటి రాజధానులు, భాతరదేశంలో రాష్ట్రాలు వాటి రాజధానులు, ఆంధ్రప్రదేశ్ జిల్లాలు వాటి ప్రధాన కేంద్రాలు, భాతరదేశ ప్రెసిడెంట్లు, ప్రధానులు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు, గవర్నర్లు, ప్రస్తుత రాష్ట్ర మంత్రులు పేర్లు అవలీలగా చెప్పగలుగుతుంది. అలాగే గణితంలో డబుల్ డిజిట్స్ మల్టిఫికేషన్, డబుల్ & త్రిపుల్ డిజిట్స్ ఎడిషన్స్, 150 వరకు స్క్వేర్స్, 3 లక్షల వరకు స్క్వేర్ రూట్స్ చేయగలుగుతుంది. వీటితో పాటు 1901 నుండి 2100 సం॥ వరకు క్యాలెండర్ ఆయా తేదీల్లో వచ్చే వారాల పేర్లు చెప్పడం, బేసి సంఖ్య మ్యాజిక్ స్క్వేర్స్ మరియు 4×4 మ్యాజిక్ స్క్వేర్స్, పిరియాడిక్ టేబుల్స్‌లో 118 మూలకాల పేర్లు, వాటి ఎలక్ట్రాన్‌ల అమరికలు చేయడంతో పాటు ఏదైనా ఇచ్చిన 64 పదాలను జ్ఞాపకం ఉంచుకుని ఆదే వరుసలో రిపీట్ చేయగలుగుతుంది.

ది.20.8.17న గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రతిభా ప్రదర్శనకు ముఖ్య అతిధిగా హాజరైన విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్ గారు చిన్నారి ప్రతిభకు ముగ్ధులై చిన్నారి హాసినికి నాలుగు సింహాల చిహ్నం కలిగిన జ్ఞాపికను అందించి సత్కరించడంతో పాటు, చిన్నారికి ప్రోత్సాహం అందించిన తల్లి దండ్రులు శ్రీ ఉమాశంకర్ మరియు శ్రీమతి జ్యోతిలకు పుష్పగుచ్ఛం అందించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ సిపి గారు మాట్లాడుతూ..... ప్రతి మనిషికి జ్ఞాపక శక్తి లెవల్స్ ఉంటాయని, చిన్నారి హాసిని అద్భుతమైన జ్ఞాపక శక్తితో ప్రతిభ ప్రదర్శించిందని కొనియాడారు. గణితం, ఫిజిక్స్ తదితరాల్లో ఎక్కువగా ఎందులో ప్రావిణ్యం ఉందో తెలుసుకుని అందులో మరింతగా రాణించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.

అలాగే సౌత్ జోన్ ఏసిపి శ్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... చిన్న వయసులోనే అద్భుతమైన జ్ఞాపక శక్తి కలిగి ఉండటం దేవుని వరంగా పేర్కొంటూ, ఇది అందరికీ సాధ్యం కాదన్నారు. జ్ఞానం మరియు గణితాలకు సంబంధించిన వివిధ అంశాలను తప్పులు లేకుండా అవలీలగా చెప్పిన చిన్నారి హాసిని ఆశ్చర్యానికి గురి చేసిందని, పోలీస్ కుటుంబంలో సభ్యురాలు కావడం గర్వించదగిన విషయమన్నారు. మిగతా పిల్లలు హాసినిని స్ఫూర్తిగా తీసుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

-- xx --